విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 07, జనవరి 2025

# ఆందోళనకు తరలిరండి

**విశాలాంధ్ర-డోన్ :** గ్రామాల్లో ఇళ్లు లేని పేదలందరూ ఈ నెల 10న డోన్ తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ఆందోళనకు తరలి రావాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు,జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడులు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి డోన్ మండలంలోని ఎద్దు పెంట గ్రామంలో సీపీఐ శాఖ సమా వేశం శాఖ కార్యదర్శి ఎర్రిస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాల న్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు డోన్ పట్టణ ంలో అన్ని వార్డులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందని కానీ,లబ్ధిదారులు కొందరికి ఇండ్లు నిర్మించారని, మరికొం దరికి ఇళ్ల స్థలాలు చూపించలేదని వారు విమర్శించారు. అధికారంలోకి వచ్చేముందు కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. మేము ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం విచారణ చేసి వారందరికీ సంక్రాంతి లోగా పట్టాలు మంజూరు చేస్తే లబ్ధిదారులు ముఖంలో చిరునవ్వు ఉంటుందని ఆయన అన్నారు. తహసీల్దార్ కార్యాలయానికి అందరూ తరలి రావాలని కోరారు. అనంతరం మండలంలోని ఎద్దుపెంట గ్రామంలో సీపీఐ పార్టీ సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ పార్టీ ప్రతి సంవత్సరం ఆనవాయితీ ప్రకారంపార్టీ ఆశయాలను లక్ష్యాలను ఆమోదిస్తూ నిబంధ ప్రకారం నడుచుకుంటూ పార్టీ నిర్ణయాలను విశ్వాస పాత్రగా అమలుపరుచుటకు నియమ నిబంధనల ప్రకారం ప్రతి సభ్యుడు పార్టీ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బి.నారాయణ, మండల సహాయ కార్యదర్శి వరదరాజులు, హుస్సేన్ పీరా, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వాసు, శాఖ సహాయ కార్యదర్శి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

**విశాలాంధ్ర-డోన్ :** చంద్రబాబునాయుడు ఇల్లు లేని పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు స్థలము ఇచ్చి పక్కా గృహ నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్న పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని దీనికి నిరసనగా ఈనెల 10వ తేదీన డోన్ తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్ పి.సుంకయ్య సిపిఐ పట్టణ కార్య దర్శి మోటా రాముడు సీపీఐ ప్యాపలి మండల కార్యదర్శి పి.వెంక టేష్ సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు.



ఆదివారం డోన్ పట్టణం శ్రీరాం నగర్లో సీపీఐ శాఖ సమావేశం బాల మద్దయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, పట్టణ కార్యదర్శి మోట రాముడు మాట్లాడుతూ ఎన్నికల కన్నా ముందు ఎన్డిఏ కూటమి తరపున టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికల మేనిఫెస్టో లో సూపర్ సిక్స్ పథకాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సెమీమ్ బేగం, ఏఐటియుసి కార్యదర్శి అబ్బాస్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్,మహిళా సమాఖ్య నాయకురాలు అమృత రెడ్డి, మాధవి, సిరిన్ ఖాదర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా చదివి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అర్జీదారునికి సరైన ఎండార్స్మెంట్ ఇస్తూ రసీదు పొందాలని కలెక్టర్ ఆదేశించారు. జాయిం ట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ బండి ఆత్మకూరు, పాములపాడు, జూపాడుబంగ్లా, బనగానపల్లి, సంజామల మండలాలలో పెండింగ్లో ఉన్న ఫ్రీ హోల్డ్ భూముల డేటాను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని ఆర్డీఓ,సంబంధిత తాసిల్దార్లను ఆదేశించారు.

## జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థినికి ప్రథమ బహుమతి



**విశాలాంధ్ర - నందికొట్కూరు :** వైజాగ్లో నిర్వహించిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో నందికొట్కూరు శ్రీ చైతన్య విద్యార్థిని పింజరి సుహానా ప్రథమ బహుమతి సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ దీప సోమవారం విలేకరులకు తెలియజేశారు. ఈ విజయం సాధించడానికి రాంబాబు అనే తైక్వాండో మాస్టర్ దగ్గర తీసుకున్న శిక్షణ ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థిని మరియు తల్లిదండ్రులు తెలియజేశారు.చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ ఆర్ఐ కోటయ్య చౌదరి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## 9న జాబ్ మేళా



**విశాలాంధ్ర - చాగలమర్రి :** చాగలమర్రి పట్టణంలోని వాసవి డిగ్రీ కళాశాలలో ఈనెల 9న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ షాబుద్దీన్ తెలిపారు. స్థానిక డిగ్రీ కళాశాలలో కళాశాల యాజ మాన్యం సోమవారం కరపత్రాలను విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 9న ఐల్డిక్షాన్ టెక్నాలిజీస్ ఇండియన్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులతో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. కళాశాలలోని విద్యార్థులు, మండలంలోని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రఘురామ్,కార్యదర్శి బొడ్డు పుల్లారెడ్డి,కంపెనీ కో ఆర్డినేటర్ నితీన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మహేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలి

**విశాలాంధ్ర - కొలిమిగుండ్ల :** మండలంలోని బందార్లపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని తాడపత్రి ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరయ్యకు వినతిపత్రం అందించారు. సోమవారం టీడీపీ నాయకులు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందినవారు అనంతపురం జిల్లా తాడపత్రి వెళ్లి ఆర్టీసీ డిపో మేనేజర్కు వినతిపత్రం ఇచ్చారు. గ్రామానికి చెందిన 80 మంది విద్యార్థిని, విద్యార్థులు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న అంకిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రతిరోజు కాలినడకన, ప్రైవేట్ వాహనాల్లో వెళ్లి వస్తున్నారని తెలిపారు. సమయానికి పాఠశాలకు వెళ్లలేక ఆయా సీజన్లలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇక్కట్లు తప్పడం లేదన్నారు. గ్రామంలో ఉదయం 8:30 గంటలకు బయలుదేరేలా అలాగే సాయంత్రం 4:30 స్కూల్ నుండిబందార్ల పల్లెకు వచ్చేలా బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరారు.



## జాబ్ మేళాలో 136 మందికి ఉద్యోగాలు




**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :** పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో మూడు రోజులు పాటు నిర్వహించిన జాబ్ మేళాలో 136 మంది ఉద్యోగాలు సాధించారు. ఈనెల 4,5,6వ తేదీలలో నిర్వహించిన జాబ్ మేళాకు 400 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరు కాగా 136 మంది ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. వారికి నియామక ఉత్తర్వులను కెవి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల యాజమాన్యం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ ఉద్యోగమేళాను నిర్వహించిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ అయిన దేశ్ పాండే ఫౌండేషన్ సభ్యులు మరియు ఇంపాక్ట్ కంపెనీ వారిని అభినందించారు. ఉద్యోగమేళాను సంవత్సరానికి రెండు సార్లైనా నిర్వహించేందుకు కెవి సుబ్బారెడ్డి కళాశాల యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, డైరెక్టర్ భూమా శ్రీనివాసరెడ్డి, ఓబన్న, రాజశేఖర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, యాక్సిస్ బ్యాంక్ ప్రతినిధులు పవన్, సమీర్ లు పాల్గొన్నారు.

## ఎస్సార్ బీసీ కాలువలో సుమో



**విశాలాంధ్ర - బనగానపల్లె :** ఎస్సార్ బీసీ కాలువలో సుమో పడినట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం 4.30 గంటలకు బనగానపల్లె పట్టణం తెలుగు పేటకు చెందిన నడిపి నాగయ్య కుమారుడు జక్కు సురేష్, వయస్సు 40 సం.లు, అను వ్యక్తి మద్యం సేవించి తన యొక్క సుమో వాహనంలో బనగానపల్లె గర్ల్స్ హై స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న అతని కూతురు సాయిచంద్రిక ఆమె ఫ్రెండ్స్ ఐదుమంది అమ్మాయిలను సుమోలో తీసుకొని సుమోలో స్పీకర్లు పెట్టి పిల్లలకు పాటలు వినిపిస్తూ ఎస్సార్ బీసీ కాలువ కట్టపై అతివేగంగా అజాగ్రత్తగా వెళుతూ మద్యం మత్తులో వాహనంను కంట్రోల్ చేయలేక ఎస్సార్ బీసీ నీటి కాలువలో సుమో వేసినట్లు తెలిపారు. స్థానికుల సహాయంతో అందరిని కాపాడినట్టు తెలిపారు.

# సీడు పత్తి దగ్ధం

**విశాలాంధ్ర - రుద్రవరం :** ఆరుగాలం చెమటోడ్చి కష్టించి పండించిన పంట చేతికి వచ్చి విక్రయించుకునే సమయంలో దాదాపు 20 క్వింటాల సీడ్ పత్తి అగ్నికి ఆహుతి అయింది. దీంతో రైతుకు దాదాపు రూ 20 లక్షల దాకా నష్టం వాటిల్లింది. వివరాలకెళితే మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన సంజీవ కుమార్ రైతు తనకున్న 4 ఎకరాలపొలంలో రూ.6 లక్షల పెట్టుబడులు పెట్టి సీడు పత్తి సాగు చేశారు. పత్తి పంట పండి ఇంటి దగ్గరకు చేర్చుకొని అమ్ముకోవడానికి సిద్ధం చేసి కళ్ళంలో ఎండకు ఆరబెట్టి ఉంచారు. ఈ సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ధూమపానం సేవించి కళ్ళములో ఆరబెట్టినపత్తిలో పడవేయడంతో మంటలు వ్యాపించి పత్తి కాలిపోయిందని రైతు సంజీవ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. క్రాసింగ్ సీడుపత్తిని ఎంతో కష్టపడి సాగు చేసి పండించానని క్వింటా రూ.65 వేలకు అగ్రిమెంటు అయిందన్నారు. పంట దిగుబడి దాదాపు 20 కిటంట్వాలకు పైనే వస్తుందన్నారు. పత్తి అంత పూర్తిగా కాలిందని దీంతో దాదాపు రూ.20 లక్షల దాకా నష్టపోవాల్సి వచ్చిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. పంట పూర్తిగా నష్టపోయిన రైతుకు ప్రభుత్వం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# గుంతల్లేని రహదారులుగా తీర్చిదిద్దుతాం

## రింగ్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి

**విశాలాంధ్ర - బనగానపల్లె :** జనవరి చివరి నాటికి రాష్ట్రంలోని రహదారులకు గుంతలు లేని రహదారులగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కృషి చేస్తున్నామని రోడ్లు భవనాలు పెట్టుబడి శాఖ మంత్రి బీసీ జనార్దన్ పేర్కొన్నారు. సోమవారం బనగానపల్లె పట్టణ శివారులోని నంద్యాల రహదారిలో గల రౌండ్ల వద్ద రింగ్ రోడ్డు నిర్మాణానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ మాట్లాడుతూ నియోజవర్గ కేంద్రాల్లో సిమెంట్ పరిశ్రమలు ఎక్కువగా ఉండడం వల్లలారీలు టిప్పర్లు వల్ల బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నదని అందువల్ల 2014 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వంలో బనగానపల్లెకు రింగ్ రోడ్డు తీసుకు రావడం జరిగిందని అయితే గత వైసీపీ ప్రభుత్వంలో రింగ్ రోడ్డు నిర్మాణం అశ్రద్ధ చేయడం వల్ల 2024 లో మరల తనకు అవకాశం దక్కిందని సంతోషం వ్యక్తం. దాదాపుగా 50 కోట్లు నిధులతో 11 కిలోమీటర్లు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు కిలోమీటర్లు కేంద్ర ప్రభుత్వం రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు.రింగ్ రోడ్డు నిర్మాణం సంవత్సరం లోపల పూర్తి చేసి బనగానపల్లె పట్టణ ప్రజలకు గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో రహదారులకు గుంతలు పూడ్చేందుకు 871 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని ఇప్పటికీ సగం పూర్తి అయినయిని వరదల కారణంగా ఏడు జిల్లాలు ఆలస్యమైందని వాటిని కూడా జనవరి చివరి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ నయుముల్లా, ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ఏ ఈ హుస్సేన్ టిడిపి నాయకులు నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, మిట్టపల్లి, పాతపాడు సర్పంచ్ యడమకంటి తులసి రెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మోదీశ్వర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ నాయక్, కాట్ రెడ్డి మల్లికార్జున రెడ్డి ,ముస్లిం మైనార్టీ నియోజవర్గ అధ్యక్షుడు రాయలసీమ సలాం, యువ నాయకులు అమర్నాథ్ రెడ్డి, శంకేశ్వర్, నారాయణరెడ్డి, రఘునాథ్ నాథ్ రెడ్డి,గడ్డం నాగేశ్వర్ రెడ్డి,ఇస్మాయిల్ ఖాన్, బురానుద్దీన్ పిఏ మురళీమోహన్ రెడ్డి, గాలి మద్దిలేటి రెడ్డి, అంబాల రామకృష్ణారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి,డాన్ శీను, అల్తాఫ్, రామ సుబ్బారెడ్డి, మహానంది రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్ గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు

- ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**విశాలాంధ్ర బ్యూరో-నంద్యాల :** కొత్త సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా వివిధ అభివృద్ధి అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయపు భవనంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ల్యాబ్, మెడికల్ పరికరాల కొరకు కలెక్టరేట్ నుండి 15 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల నిధులతో బ్లడ్ రిఫ్రిజిరేటర్స్ సెంట్రిఫ్యూజ్,జీరో టిడిఎస్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు థైరాయిడ్ టెస్ట్ నిర్వహించేందుకు పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఈ కేవైసీ పూర్తి చేసి కంప్యూటరికరించేలా సచివాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఆత్మకూరు పట్టణంలో నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమానికి సంబంధించి ప్రతిరోజు మూడు లక్షల మంది వస్తున్న నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా అధికారుల నుండి సేకరించిన స్టడీ మెటీరియల్ను జిల్లాలోనీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో పదవ తరగతి చదువుతున్న 22,500 మంది విద్యార్థులకు ఉపయో గపడే విధంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రతి జిల్లా అధికారి సంక్షేమ వసతి గృహానికి వెళ్లి స్టడీ మెటీరియల్ పవిణీ చేసి ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా ఆశీర్వదించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే వారం నుండి పదవ తరగతి పరీక్షల సంసిద్ధతపై ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలతో తాను సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతంలో 19వ స్థానంలో ఉన్నామని గుర్తు చేస్తూ సాధన, సంకల్ప బలంఉంటే వంద శాతం ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదనిస్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :** ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 5,15,000 చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బాధిత కుటుంబాలకు అందజేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేశారు. సిరివెళ్ల మండలం ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన ఆదిలక్ష్మికి 63 వేల రూపాయలు, ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన మిద్దె నడిపి హుస్సేన్కు రూ.2.02 లక్షలు,రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన సంఘ పుల్లయ్యకు రూ.1.39 లక్షలు, చాగలమర్రి గ్రామానికి చెందిన నీరు కట్టు నసీరా కు రూ. 30 వేలు, ఆళ్లగడ్డ కు చెందిన విజయకుమారికి రూ. 80 వేలు అందజేశారు. ఈ సం దర్భంగా బాధ్యత కుటుంబాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన బస్సులను ప్రారంభించిన మంత్రి

**విశాలాంధ్ర - బనగానపల్లె :** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో రెండు నూతన బస్ సర్వీసులను రోడ్లు భవనాలు పెట్టుబడుల శాఖ మంత్రి శాఖ మంత్రి బీసీ జనార్దన్ ప్రారంభించారు. ఈ రెండు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసులో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆర్టీసీ అధికారులకు ప్రయాణికుల రద్దీ దృశ్య ఒకటి సూపర్ లగ్జరీ బస్సును బనగానపల్లె నుండి హైదరాబాదుకు, రెండవది ఎక్స్ప్రెస్ సర్వీస్ను బనగానపల్లె నుండి శ్రీశైలం నడపాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజర్ రవి కిషోర్, నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, కాట్ రెడ్డి మల్లికార్జున రెడ్డి, బురానుద్దీన్, అత్తర్ కలం, కటిక వాణికుంట బాలరాజు ,పిఏ మురళీమోహన్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్ ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే ఆందోళనలో పాల్గొనండి

**విశాలాంధ్ర - జూపాడుబంగ్లా :** దేశవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరదీయడంలో కీలకపాత్ర వహిస్తున్న అంగన్వాడి,ఆశా కార్యకర్తల, మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల వేతనాల పెంపుదలపై నేడు జరిగే దేశవ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని స్కీం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాదిమంది మహిళా కార్మికులకు కనీస వేతనం అందడం లేదని చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని వారు అన్నారు. సుప్రీంకోర్టు అదేశాల మేరకు కనీస వేతనం 26,000 అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత 40 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న స్కీం కార్మికులకు పాలక ప్రభుత్వాలు ఆ న్యాయం చేస్తున్నాయని వారు విమర్శించారు. స్కీం కార్మికులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని గ్రాడ్యుయేట్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ల సాధనకై నెడు జరిగే ఆందోళన కార్యక్రమాలను రాష్ట్రవ్యా ప్తంగా జయప్రదం చేయాలని కార్మికులను వారు కోరారు.

## ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులే మేలు

**విశాలాంధ్ర - వెలుగోడు :** స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనను సోమవారం ఏవో పవన్ కుమార్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. వారు మాట్లాడుతూ వెలుగోడు మండలంలోని గుంతకందాల, వేల్పనూరు గ్రామ రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పెద్ద శివన్న, శీలం వెంకటేశ్వర్లు తదితరులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసిన కూరగాయలు ఆహార ఉత్పత్తులు వినియోగానికి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రసాయన రహిత ఆహార ఉత్పత్తుల వినియోగంతో దీర్ఘకాలిక ఆరోగ్యం సమస్యను తగ్గించి,ఆరోగ్యం పెంపొందించు కోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు ఈఓఆర్డి మురారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ కోమల వినోలియా,ఎంఈఓ నాగ బ్రహ్మయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నజీర్, శ్రీనివాసులు, కృష్ణస్వామి,శివమ్మ , రామయ్య, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ దిగుబడులతో ఆరోగ్యం

**విశాలాంధ్ర - చాగలమర్రి :** ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన దిగుబడులను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ప్రకృతి వ్యవసాయ మండల యూనిట్ ఇన్చార్జ్లు పత్తి నాగేశ్వర రెడ్డి,కదిరి భాషా,నిరంజన్ల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ పద్దతిలో సాగు చేసి పండించిన ఆకుకూరలు,కూరగాయలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు, రైతులు ప్రకృతి వ్యవసాయ పద్దతులను ప్రొత్సహించాలని తెలియజేసారు. కార్యక్రమంలో ఐసిఆర్పిలు నాగేంద్రబాబు, తిరుమలయ్య, బాబు, నంద్యాల రవి, లక్ష్మినరసమ్మ, వీరభద్రుడులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



**విశాలాంధ్ర - జూపాడుబంగ్లా :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని నందికొట్కూరు నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం మండలంలోని తర్తూరులో చిన్న ముంతల శిరోమణికి రూ.81000 వేల చెక్కును బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద ప్రజలకు నగదు చెక్కులను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి పేదవాడికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ సభ్యత్వం తీసుకుంటే సభ్యత్వం ఉన్న ఎవరికైనా ఏదైనా ప్రమాదం జరిగిన దురదృష్టవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉండేందుకు టిడిపి సభ్యత్వం ద్వారా ఇన్సూరెన్స్ని కూడా ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. అందువలన ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వం తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులు,టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల తుది జాబితా ప్రచురణ

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టి తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ తెలిపారు. సోమవారం డిఆర్ఓ ఛాంబర్ లో తుది ఓటర్ల జాబితా పత్రలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమ అనంతరం జిల్లాలో 13,92,036 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోని 1629 పోలింగ్ స్టేషన్ పరిధిలో పురుష ఓటర్లు 6,81,581మంది, మహిళా ఓటర్లు 7,10,193 మంది, ఇతరులు 262 మంది ఉన్నార న్నారు. అన్ని నియోజకవర్గాల పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్వోలు తుది ఓటర్ల జాబితాను విడుదల చేసి ప్రదర్శిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి తరఫున సందీప్, సిపిఎం నరసింహులు, కాంగ్రెస్ రియాజ్ భాష, టిడిపి తరపున శివరామిరెడ్డి ఎన్నికల విభాగపు సూపరెండెంట్ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

**విశాలాంధ్ర - జూపాడుబంగ్లా:** మండలంలోని తర్తురు గ్రామంలో శ్రీ రంగనాథ స్వామి దేవాలయం నందు పిఆర్టియు క్యాలెండర్ ను నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య, పిఆర్టియు స్టేట్ కౌన్సిలర్ ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్లు ఆవిష్కరించారు. నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్,రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించండి

**విశాలాంధ్ర - పాములపాడు :** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పిఆర్టియు రాష్ట్ర నాయకులు దామరెకుల రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ చాంద్ బాషా , ఎంఈఓ బాలాజీ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని ఏఎన్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరలో పిఆర్టియు క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని మండల కార్యదర్శులు మదన్ మోహన్ రెడ్డి హరినాథుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య, నాగమయ్య,నాగ శ్రీనివాసులు,మహిళా నాయకులు దాక్షాయిని బాయి, హెచ్ఎం బి.గోపాల్, ఉపాధ్యాయులు సాయిరాం,తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

# విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 07, జనవరి 2025




## రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** జనవరి 30,31 తేదీల్లో జరుగు ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్‌యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ ఆటోవర్కర్స్‌యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.ఈశ్వర్ పిలుపు నిచ్చారు. సోమవారం ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు మధు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈశ్వర్, ఏఐటీయూజీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్పలు మాట్లాడుతూ నిత్యము పెరుగుతున్న పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు వలన కార్మికులకు భారం కాకుండా డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. పెరిగిన డీజిల్ గెట్ పెట్రోల్ గ్యాస్ ధరలు తగ్గించాలని, కార్మికుల అనేక పోరాటాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. జీవో నెంబర్ 21,31 తీసుకొని వచ్చి ఆటో కార్మికులకు ఫైన్‌ల రూపంలో పెద్ద ఎత్తున రేట్లు పెంచడం ఎంతవరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ఆటో కార్మికుల వ్యతిరేక విధానాలను ఈ నెల 30, 31 తేదీల్లో విజయవాడ దాసరిభవన్‌లో జరుగు ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభల్లో చర్చించి, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.భీమరాజు, జిల్లా ట్రెజరర్ బి.రాము, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.కృష్ణారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఏసన్న, చిన్న, ఈశ్వర్ రెడ్డి నగర డిప్యూటీ సెక్రటరీ నాగరాజు, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు బి. వెంకటేష్ జి.చంద్రశేఖర్ ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు ఇవ్వాలి : కె.జగన్నాథం

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** పేదలకు ఇంటిస్థలం మంజూరు చేసి నిర్మాణంకు 5లక్షలు మంజూరు చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహర దీక్షలకు నగరంలోని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి స్థలాల్లో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షల మంజూరు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు కె.జగన్నాథం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శులు జి.చంద్రశేఖర్, డి.శ్రీనివాసరావులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కె.జగన్నాథం మాట్లాడుతూ కర్నూలు నగరంలోని పేదలకు గత 15 ఏళ్లుగా సొంత ఇల్లు లేక, ఇంటి అద్దెలు కట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పిల్లల చదువుల కోసం గ్రామాలు వదిలి పట్టణం చేరుకొని గౌండ, హమాలి జీవనం చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రభుత్వం చెప్పినట్టుగా పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఇసుక, సిమెంటు, స్టీలు ప్రభుత్వమే ఫ్రీగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో విపరీతంగా ట్రాఫిక్ పెరిగిపోతుందని, ట్రాఫిక్ సమస్యను పరిష్కారం కోసం ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలన్నారు. అండర్ డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేపట్టాలని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని, లేని పక్షంలో 10న తహశీల్దార్ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ రిలే నిరాహార దీక్షలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సుంకన్న, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఎం.బీసన్న, ఏఐటీయూసీ నగర డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు, హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం, నాగేంద్ర, రంగనాయకులు, మహిళా సంఘం నాయకులు రబియా, మున్ని, దేవి బాయ్, ధనలక్ష్మి, నగర నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ దీక్షలకు మద్దతుగా వాల్మీకి సంఘం నాయకులు మహేష్ దీక్షలో కూర్చున్న వారికి మద్దతుగా పూలమాలవేసి సంఘీభావాన్ని తెలిపారు.

## గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**విశాలాంధ్ర - ఓర్వకల్లు:** మండలంలోని వివిధ గ్రామాల్లో మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రమేష్ కోరారు. సోమవారం మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఎంపీడీవో శ్రీనివాసులుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్లు మాట్లాడుతూ మండలంలోని గుట్టపాడు, ఉప్పలపాడు, ఓర్వకల్లు తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. డ్రైనేజీ కాలువ లేక ఎక్కడపడితే అక్కడ నీరు పారు తుందని, తక్షణమే మురికి కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు.

## పౌర గుర్తింపు సర్వే పూర్తి చేయాలి

**విశాలాంధ్ర - కర్నూలు సిటీ :** ప్రభుత్వ ప్రయోజనాలు పొందుతూ ఏ సచివాలయ పరిధిలో నమోదు కాని పౌరులను త్వరితగతిన గుర్తించి, వారు తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు ధృవీకరించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బందితో కమిషనర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వివిధ రకాల ప్రయోజనాలు పొందుతూ, ఏ సచివాలయ పరిధిలో నమోదు కాని పౌరులు నగరంలో దాదాపు 47,700 మంది వరకు ఉన్నారని, వారి వివరాలు ప్రభుత్వం ఆయా సచివాలయాలకు పంపించనున్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవీ క్రిష్ణ, సూపరింటెండెంట్ మంజూర్ బాష, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు

**విశాలాంధ్ర - ఎమ్మిగ నూరు:** పట్టణ సుందరీ కరణలో భాగంగా పట్టణంలో పెద్దఎత్తున జరుగు శ్రీ నీలకంఠే శ్వర స్వామి జాతరను పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణం లోని తేరు బజార్ ప్రాంతం నందు ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సోమవారం ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ఎన్. గంగిరెడ్డి ఆ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే జాతరను దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన, నాణ్యతతో కూడిన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని గుత్తేదారును ఆదేశించారు.

## రూ.50 వేలు విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే

**విశాలాంధ్ర- చిప్పగిరి:** మండల పరిధిలోని గజ్జెహల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వాల్మీకి మహర్షి దేవాలయం చుట్టూ స్టీల్ గ్రిల్ నిర్మాణం కొరకు తనవంతుగా రూ.50 వేల విరాళాన్ని గ్రామ పెద్దలకు ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంనందు వాల్మీకి మహర్షి విగ్రహాలను ఏర్పాటు చేయాలని, రాజకీయపార్టీలకు అతీతంగా వాల్మీకి కులస్తులు అభివృద్ధి చెందినప్పుడే ఎస్టీ రిజర్వేషన్ సాధించుకున్న వారమవుతామన్నారు. హెూలగుంద మండల కన్వీనర్ షాపివుల్లా, గజ్జెహల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఐఏఎల్ కోర్టు డైరీ ఆవిష్కరణ

**విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్:** జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ లీలావెంకట శేషాద్రి 2025 కోర్టు డైరీ ఆవిష్కరణ చేశారు. భారత న్యాయవాదుల సంఘం ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ కోర్ట్ డైరీ, గోడ గడియారం, టేబుల్, గోడ క్యాలెండర్‌లను కర్నూలు బార్ అసోసియేషన్‌కు పంపించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ పి.రవిగువేర, ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రంగనాథ్, బార్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి, ఐఏఎల్ ప్రధాన కార్యదర్శి బీఎస్ రవికాంత్ ప్రసాద్, జిల్లా కోశాధికారి పి.దస్తగిరి వారి అధ్వర్యంలో న్యాయ సేవ సంస్థ కార్యాలయంలో న్యాయ సేవ సంస్థ చైర్మన్ జడ్జి లీలవెంకట శేషాద్రి ఆవిష్కరించటం జరిగింది. సీనియర్ న్యాయవాదులు ఎ.మాదన్న, ఎం.రమణయ్య, ఎన్.రామానుజులు, పవన్ కుమార్,నరసింహులు, ఈ రాజేష్, మధు బాబు, షఫీ, శ్యామల, మహేష్, జగదీష్, శివ, రామ్ నాయక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## తుది ఓటర్ల జాబితా ప్రచురణ

**విశాలాంధ్ర-కర్నూలు సిటీ:** కర్నూలు నియోజకవర్గానికి సంబంధించిన తుది ఓటర్ల జాబితాను అధికారులు ప్రచురించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో అధికారులతో కలిసి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు ఓటర్ల జాబితాను ప్రచురించి, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ నియోజకవర్గంలోని 258 పోలింగ్ కేంద్రాల వద్ద సంబంధిత బీఎల్వోలు తమ బూత్ ఓటర్ల జాబితాను ప్రచురించి, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు అన్నారు. తొలగింపు ప్రక్రియ అనంతరం నియోజకవర్గంలో 2,74,553 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. అందులో 1,32,658 మంది పురుషులు, 1,41,869 మంది స్త్రీలు, 26 మంది ఇతరులు ఉన్నారని ఆర్వో అన్నారు. డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకాలను నిషేధించాలి : సీపీఐ

**విశాలాంధ్ర - ఆస్పరి :** వెంగలాయ దొడ్డి చెరువు పరివాహక ప్రాంతంలో ఇసుక త్రవ్వకాలను నిషేధించాలని వెంగళాయ దొడ్డి చెరువు పరివాహక ప్రాంత పరిరక్షణ కమిటీ సీపీఐ మండల కార్యదర్శి బి.విరూపాక్షి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లా డుతూ వెంగళాయ దొడ్డి చెరువు ఆయకట్టు కింద ఖరీఫ్ సీజన్లో వెయ్యి ఎకరాలకు, రబీ సీజన్లో 500 ఎకరాలకు సాగునీటి పారుదల ఉందన్నారు. ఈ చెరువు మైనర్ ఇరిగేషన్ శాఖ పరిధిలో ఉందని తెలిపారు. కైరుప్పల, కారుమంచి, దొడగొండ, కల్లపరి, డి.కోటకొండ, బయలు పత్తికొండ యాటకల్లు, చెన్నంపల్లి గ్రామాల రైతులకు ఆయకట్టు భూములు ఈ చెరువు కింద ఉన్నాయన్నారు. ఈ చెరువులో సమృద్ధిగా నీళ్ళు ఉంటే చుట్టుపక్కల గ్రామాల రైతులకు వేల ఎకరాలకు వాళు వేసుకున్న బోర్లకు సమృద్ధిగా భూగర్భ జలాలు ఉంటాయి. రైతులు పంటలు నష్టపోకుండా పండించుకుంటారు. ప్రస్తుతం చెరువులో మరియు చుట్టుపక్కల భూములలో ఉన్న ఇసుకను కొంతమంది మధ్య దళారులు లక్షల రూపాయలు దండు కుంటున్నారని ఆరోపించారు. గ్రామంలో కొంతమంది వ్యాపారులుగా, ఇసుక తోడేల్లు గా అవతారమెత్తి ఆదోని పట్టణం చుట్టుపక్కల ప్రాంతాలకు చెరువు ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, ఇసుక తరలిపోవడంతో ప్రధాన చెరువు కట్ట బలహీనపడటం, మరియు చుట్టుపక్కల ఉన్న రైతుల బోర్లలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా ఆయకట్టు రైతులతో పాటు చుట్టుపక్కలున్న బోర్లు వేసుకున్న రైతులు వేలాది ఎకరాల పంటలు పండించుకోవడానికి ప్రమాదకరంగా మారిందని, ప్రభుత్వ ఉన్నతాధికారులు, చిన్న నీటిపారుదల శాఖ అధికారులు స్పందించాలని అన్ని గ్రామాల్లో ఇసుక తరలింపు నిషేధిస్తున్నట్లు దండోరా వేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ శంకర్ నాయక్‌కు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ పోలీస్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. వెంగళాయ దొడ్డి చెరువు పరివాహక ప్రాంత పరిరక్షణ కమిటీ నాయకులు కృష్ణ, రామాంజనేయులు, రంగప్ప, రంగస్వామి, సోమలింగ, చంద్ర, వీరేశ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను నట్టేట ముంచింది

**విశాలాంధ్ర - కోసిగి :** కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను నట్టేట ముంచిందని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎ.జీవన్ మండిపడ్డారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయం నందు ఏఐవైఎఫ్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొస్తే రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి సుమారుగా 11 ఏళ్లయినా నేటికీ ఉద్యో గాలు ఇవ్వడంలో విఫలం చెందారన్నారు. ఏఐవైఎఫ్ మండల నాయ కులు ప్రకాష్, రాము, నవీన్, బాబు, చిన్న, వీరేష్, కృష్ణ పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**విశాలాంధ్ర - ఆదోని :** అక్రమ రిజిస్ట్రేషన్ కు పాల్పడిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, పట్టణ, మండల కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావి రాజులు డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సబ్ కలెక్టరుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండగిరి గ్రామ పంచాయతీ సర్వే నెంబర్ 321-ఏ లో ఈశ్వరప్ప పేరు మీద ఉన్న 6.51 ఎకరాల సాగు భూమినీ నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదోని ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు డాక్టర్.రవి కిరణ్ తన ఇంటి స్థలము ప్రక్కన ఖాళీ స్థలము ఉన్నదని ఆధార్ కార్డు మార్ఫింగ్ చేసి కోటి 80 లక్షల విలువ చేస్తే స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, దీంతో గత నెల డిసెంబర్ 31వ తేదీన అమాయకుడైన ఈశ్వరప్ప బ్రతికి ఉన్నా చనిపోయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అధికార పార్టీ నాయకుల అండదండలతో కోట్ల రూపాయల విలువ చేసే సాగు భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు. భూ కబ్జా నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకురావడంతో పాటు రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఆదోని సబ్ రిజిస్టర్‌తో పాటు సంబంధిత అధికారులపై విచారణ జరిపి, బాధ్యులను తక్షణమే సస్పెండ్ చేయాలని, అక్రమ రిజిస్ట్రేషన్‌కు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా నాయకులు బసాపురం గోపాల్, సీపీఐ సహాయ కార్యదర్శి విజయ్, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు షేక్షావలి, సీపీఐ నాయకులు మెకానిక్ వలి, కొత్తూరు గంగన్న, మన్సూర్ అహ్మద్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అంజిత్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**విశాలాంధ్ర - పెద్ద కడబూరు :** మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ, సింగిల్ విండో అధ్యక్షులు బాపురం హనుమంత రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో నెల రోజుల క్రితం అకస్మికంగా మృతి చెందిన సింగిల్ విండో అధ్యక్షులు బాపురం హనుమంతరెడ్డి, కుమారుడు బాపురం వీరసేనారెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ తరుపున హనుమంతరెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈయన వెంట టీడీపీ నాయకులు పల్లెపాడు రామిరెడ్డి, ఏసేపు, హనుమంత రెడ్డి, నల్లమల విజయ్ కుమార్, సిద్ధప్ప, ఇస్సాక్, వైసీపీ నేతలు రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రా రెడ్డి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## కలుషితమై నీటిని తాగి ప్రజలు, అవస్థలు

**విశాలాంధ్ర- కోసిగి:** కలుషిత నీరు తాగి ప్రజలు అవస్థలు పడుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వీరేష్ అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో నిత్యానంద రాజుకి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఈరేష్ మాట్లాడుతూ కోసిగి గ్రామం వివిధ కాలనీలోని నుంచి వచ్చే డ్రైనేజీ మురికి నీరును సజ్జలగుడం, జంపాపురం, దేవరబెట్ట, ఐరనగల్, కాగల్లు, గ్రామాల ప్రజలు తాగు, సాగునీరుగా ఉపయోగించుకునే కాలువలోకి డ్రైనేజీ నీరును కాలువకు మళ్లించారన్నారు. ఈ కాలువ నీటిని తాగిన ప్రజల అనారోగ్యాలతో కొద్దిరోజులుగా ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స చేయించుకుంటున్నారని తెలిపారు. ఐదు గ్రామాల్లో ప్రజలు డెంగి, మలేరియా, క్యాన్సర్, విషజ్వరాలతో, ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే కలుషితమైన డ్రైనేజీ నీళ్లు మళ్లించాలని కోరారు. లేకపోతే ప్రజలు, విద్యార్థులు, కలుషితమైన నీటిని తాగి విషజ్వరాలతో వ్యాప్తి చెంది ప్రజలు, విద్యార్థులు ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే అధికారులు చొరవ చూపి ప్రభుత్వ స్థలాల్లో డ్రైనేజ్ నీళ్లు గుంతలు ఏర్పాటు చేసి డ్రైనేజీ నీటిని మళ్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు దివాకర్, కార్తీక్, హుసేని, విశ్వాతేజ, చిన్న, చంద్రశేఖర్, తేజస్, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**విశాలాంధ్ర - కర్నూలు సిటీ:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో పరిష్కార వేదిక కార్యక్రమానికి 19 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి తగిన చర్యలు త్వరితగతిన తీసుకుంటామని అర్జీదారులకు కమిషనర్ తెలిపారు. అదనపు కమిషనర్ ఆర్జీవీ క్రిష్ణ, మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ప్రజారోగ్యధికారి డా.కె.విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు సత్యనారాయణ పాల్గొన్నారు.

## పెద్ద చెరువు సాగుపై వివరణ ఇవ్వండి

**విశాలాంధ్ర - ఆదోని :** మండలం పాండవగల్లు గ్రామంలో ఉన్న పెద్ద చెరువు సర్వే నంబర్ 135/1 ప్రస్తుతం ఎవరు సాగు చేస్తున్నారో వివరణ ఇవ్వాలని పెద్ద చెరువు సాధన కమిటీ కన్వీనర్ తాహెర్‌వలి డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ మౌర భరద్వాజ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాహెర్ వలి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వర్గీకరణ ఇనాం, పుంజి, పని తెలిపి ప్రభుత్వ పెద్ద చెరువును ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉన్నది, ఏ రైతు సాగు చేస్తున్నారో వివరణ ఇవ్వాలని సమాచారం కొరకు దరఖాస్తు చేశారు. ప్రభుత్వ పెద్ద చెరువును చట్టానికి విరుద్ధంగా సాగు చేస్తున్న రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పెద్ద చెరువు ఎవరు బాగు చేస్తున్నారో ప్రభుత్వ రెవెన్యూ అధికారులు పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు.

## బంగారు పతకాలు ఇచ్చే దాతలకు ఆహ్వానం

**విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ :** క్లస్టర్ విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి బంగారు పతకాలు ఇచ్చే దాతలను ఆహ్వానిస్తున్నామని రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఉపకులపతి ఆచార్య డీవీఆర్ సాయి గోపాల్ ఆదేశాల మేరకు విశ్వ విద్యాలయంలో రిజిస్ట్రార్ డాక్టర్ కాటా వెంకటేశ్వర్లు మాట్లా డుతూ క్లస్టర్ విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవమును ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అనుమతితో ఫిబ్రవరి 08, 2025న జరుపుటకు నిర్ణయించబడిందన్నారు. ఈ స్నాతకోత్సవంలో సుమారు డిగ్రీ, పీజీ విద్యార్థులకు కలిపి 866 మందికి డిగ్రీలు ప్రదానం చేయబోతున్నామన్నారు. దాతలు, పూర్వ విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు మరియు ఆసక్తి గల వారి నుండి బంగారు పతకాలను బహుమతిగా విద్యార్థులకు ఇవ్వడానికై క్లస్టర్ యూనివర్సిటీ ఆహ్వానిస్తుందన్నారు. బంగారు పతకాలు ఇవ్వడానికి వచ్చే దాతలు క్లస్టర్ యూనివర్సిటీ అధికారులను సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 7013159019 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

## విద్యారంగాన్ని గాలికి వదిలేసిన విద్యాశాఖ మంత్రి

**విశాలాంధ్ర - ఆదోని క్రైం:** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం, అధికారంలోకి వస్తే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ రూ.3580 కోట్లను చెల్లించి, ప్రతి బిడ్డకు రూ.15వేలు తల్లివందనం పేరుతో ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల గడుస్తా ఉన్న హామీని గాలికి వదిలేసారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాబీర్ భాష విమర్శించారు. సోమవారం బీమాస్ హెూటల్ నుండి మునిసిపల్ రోడ్డు మీదుగా వరకు ఖాళీ ప్లేట్లు చేతిలో పట్టుకొని బిక్షాటన చేస్తూ కోట్ల సర్కిల్ లో అర్థనగ్న ప్రదర్శన చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ భాష,డివిజన్ కార్యదర్శి దస్తగిరి, డివిజన్ నాయకులు లింగప్పలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రచార సభల్లో ఎన్ డి ఏ కూటమి నాయకులు అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రతి బిడ్డకు రూ.15 వేలు ప్రభుత్వం చెల్లిస్తుందని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం, విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు తల్లికి వందనంపై మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. మద్యం దుకాణాల టెండర్ల పైన ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల పైన లేదనీ, నాన్నకు ఇంధనం మాత్రం సక్రమంగా అందిస్తుందని విమర్శించారు. ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు వస్తుందన్న ఆశతో పిల్లలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేర్పిస్తే తల్లితండ్రుల ఆశలను అడియాశలు చేసిందన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఒక పథకం గోవిందా అని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ఇంకా నాలుగు నెలలు ఉందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రుల ఇబ్బందులు గుర్తించి తల్లికి వందనం ప్రతి బిడ్డకు రూ.15 వేల ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్ష, శ్రీకాంత్, కోశాధికారి శేఖర్, నాయకులు, మోహన్, శివ, హుశేని, రంగా, అరుణ్, సందీప్, వీరేష్, మహేష్, రాజశేఖర్, రఘు, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుకు నీరు అందిస్తేనే పైపు లైన్‌కు అనుమతిస్తాం: సీపీఐ

**విశాలాంధ్ర - తుగ్గలి:** జియో గోల్డ్ మైన్స్ సంస్థ తమ కంపెనీ కొరకు రామాపురం నుండి జియో మెన్స్ కంపెనీ వరకు మంచినీటి పైపులైను వేయడం జరిగింది. అందులో భాగం గానే రామాపురం నుండి జొన్నగిరి వరకు ఆర్ అండ్ బీ స్థలంలో పైప్ లైన్ వేశారు. ప్రస్తుతం జొన్నగిరి నుండి జియో గోల్డ్ మైన్స్ కంపెనీకి పైపులైన్ వేయాలంటే రైతుల పొలంలో వేయడంపై రైతులు జియో గోల్డ్ మైన్స్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పొలాల్లో పైప్ లైన్ వేయాలంటే తమ చెరువుకు నీరు మళ్లిస్తే పైపులైన్ వేయడానికి అనుమతి స్తామని, లేదంటే అనుమతించబోమని గత కొన్ని రోజుల నుంచి ఆ పనులను గ్రామస్తులు నిలిపివేశారు. అయితే సోమవారం జియో గోల్డ్ మైన్స్ మేనేజర్ జొన్నగిరికి చర్చకు రావడంతో సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో చర్చలు నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్, జిల్లా సమితి సభ్యులు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి సుల్తాన్‌లు మాట్లాడుతూ జియో గోల్డ్ మైన్స్ సంస్థ చేపట్టిన పనుల వల్ల ఇప్పటికే పలు రైతుల పొలాలలో బోర్లలో నీరు ఇంకిపోయాయని, కలుషితమైన వాతావరణం ఏర్పడిందన్నారు. గ్రామస్తులకు తాత్కాలిక మంచి నీటి కన్నా చెరువులో మూడు అడుగుల నీరు నింపాలని, అలా అయితేనే రైతులచే అనుమతింప చేస్తామని వారు డిమాండ్ చేశారు. అందుకు సీపీఐ(ఎం) నాయకులు రంగారెడ్డి కొండారెడ్డి శ్రీరాములు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో చిన్న జొన్నగిరి నాగరాజు, ఎలగాని ఈరన్న, తదిత రైతులు పాల్గొన్నారు.

## వైన్ షాప్‌ను తక్షణమే తొలగించాలి : సీపీఐ

**విశాలాంధ్ర - ఓర్వకల్లు :** మండల కేంద్రం మధ్యలో ఉన్న మద్యం దుకాణన్ని పరిశీలించి మద్యం దుకాణన్ని తొలగించాలని సీపీఐ, సీపీఐ (ఎం) మండల కార్యదర్శులు ఆవుల రమేష్, బి.నాగన్నలు సోమవారం కోరారు. సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఓర్వకల్లులో గత వైసీపీ ప్రభుత్వం హయం నుండి ఊరి మధ్యలో వైన్‌షాప్ ఏర్పాటు చేశారన్నారు. మహిళలు, ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఇక్కడ ఉన్న వైన్ షాప్‌ను ఊరి బయట ఏర్పాటు చేయ వలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి పెద్దింటి సుధాకర్, కేవీపీఎస్ మండల కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 07, జనవరి 2025

# టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ ఎంపీటీసీ

**విశాలాంధ్ర - ఆదోని రూరల్:** మండలంలోని ఆరేకల్ గ్రామ వైసీపీ ఎంపీటీసీ బోయ తిమ్మారెడ్డితో పాటు మరికొందరు సోమవారం టీడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గుడిసే ఆది కృష్ణమ్మ టీడీపీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ శ్యామలమ్మ, మాజీ ఎంపీటీసీ తిమ్మారెడ్డిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాగా అభివృద్ధి పథంలో నడిపించే శక్తి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమనే నమ్మకముతోనే టీడీపీలో చేరినట్లు తెలిపారు. మరోవైపు గ్రామ అభివృద్ధి కోసం టీడీపీలో చేరాల్సి వచ్చిందని తెలిపారు. గుడిసే ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ పేద బడుగు బలహీన కుటుంబాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంలో సాధ్యమవుతుందని, సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు మేధాశక్తితో రాష్ట్ర అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రముగా చేయడం జరుగుతుందని అభివర్ణించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసే శ్రీరాములు, వడ్డేమాన్ గోపాల్, మాజీ సర్పంచులు మాధవ, రాముడు, ఎల్లప్ప, బంగారు బాబు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

**బహుమతులు ప్రధానం:** మండలంలోని బైచిగేరి గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అత్యంత పోటీతనంతో రద్దీబిద్దిగా కొనసాగి ఫైనల్‌కు చేరుకున్న క్రీడలు విన్నర్ టీంగా భాస్కర్ లెవెన్, రన్నర్ టీంగా డేంజర్ లెవెన్ నిలిచాయి. మొదటి బహుమతి రూ.30వేలు, రెండో బహుమతి రూ.15 వేలను ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుడిసే ఆది కృష్ణమ్మ బహుమతులను ప్రధానం చేశారు. క్రీడా నిర్వాహకులు కృష్ణమ్మకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు.

# గ్రామ తలారి ఘరానా మోసం

**విశాలాంధ్ర - పెద్దకడబూరు:** మండలంలోని హులికన్వి గ్రామంలో గ్రామ సేవకునిగా పని చేస్తున్న తలారి తిక్కయ్య, అతని కుమారుడు రేణుకా రెడ్డి అదే గ్రామానికి చెందిన ఏడుగురు రైతుల నుండి ఏకంగా రూ.4.52 లక్షలు దండుకొని మోసం చేసినట్లు బాధిత రైతులు సోమవారం పెద్దకడుబూరు తహశీల్దార్ శ్రీనాథ్‌కు ఫిర్యాదు చేశారు. రైతులు బొంపల్లి హుసిని, మెకడోణ ఉరుకుందు, హెబ్బటం నల్లారెడ్డి, పెద్ద తుంబలం విశ్వనాథ్, కె.తిమ్మప్ప చింతలగాని పద్మ, చింతలగారి మారయ్యలను వివిధ రకాలైన పనులను రెవెన్యూ అధికారులచే చేయిస్తానని నమ్మబలికి ఒక్కొక్కరి నుండి వేలాది రూపాయలు వసూలు చేసుకున్నారని తహశీల్దార్‌కు వివరించారు. గ్రామం నందు పంటల బీమా మరియు కౌలు రైతుల డబ్బులు ప్రభుత్వం నుండి మీ అక్కౌంట్ కు జమ చేయిస్తామని మాయ మాటలు చెప్పి పైసలు వసూలు చేసుకున్నారన్నారు. తమ దగ్గర పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ తీసుకొని మీకు పెద్ద మొత్తంలో పంటల బీమా డబ్బులు వస్తాయని హుసేని నుండి రూ.1.30 లక్షలు, ఉరుకుందు నుండి రూ.1.10 లక్షలు, నల్లారెడ్డి రూ.35 వేలు, విశ్వనాథ్ రూ.14 వేలు, తిమ్మప్ప రూ.6 వేలు, పద్మ రూ.75 వేలు, మారయ్య రూ.82 వేలు, మొత్తము రూ.4.52 లక్షల నగదుగా ఇచ్చామని తెలిపారు. ఈ మొత్తం రూపాయలు తీసుకోని మాకు బ్యాంక్ నందు అమౌంట్ జమ అయిందా అని అడగగా మాకు బ్యాంక్ చెక్కు అని ది ఫస్ట్ నేషనల్ బ్యాంక్ ఆఫ్ వాషింగ్టన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిట్ పే స్లిప్, కొన్ని చెక్కులకు సంబంధించిన నెంబర్లు ఇచ్చాడని వాపోయారు. మాకు తెలియక బ్యాంక్‌కు వెళ్ళగా ఇవి నకిలివి అని చెప్పి తిరిగి పంపించారని, తాము గ్రామానికి వచ్చి మా డబ్బులు ఇవ్వమని అడగగా మీ దగ్గర డబ్బులు ఇచ్చినట్టు ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని మమ్ములనే బెదిరించాడని రైతులు తెలిపారు. మీరు ఎవరికైనా చెప్పుకోండి, ఎక్కడైనా కేసు పెట్టుకోండని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని వాపోయారు. గ్రామ పొలిమేరల్లో ప్రభుత్వ భూమి చూపిస్తానని చాలా మందికి నకిలీ డీ-పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలు కోసిగి గ్రామస్తులకు ఇచ్చి పెద్ద మొత్తంలో వసూలు చేసుకున్నారని తహశీల్దార్‌కు రైతులు చెప్పారు.

## విద్యుత్ చార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

**విశాలాంధ్ర -బళ్లారి చౌరస్తా:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అమలు చేయనున్న విద్యుత్ చార్జీల (టారిఫ్) ప్రతిపాదనలపై ఈనెల 7, 8, 10 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఉమాపతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ఏపీ ఈఆర్సీకి సమర్పించిన వార్షిక ఆదాయ, అవసరాల నివేదికపై 7, 8 తేదీల్లో విజయవాడ బృందావన్ కాలనీలో ఏ కన్వెన్షన్ సెంటర్లో, 10న కర్నూలు ఏపీఈఆర్సీ కార్యాలయంతో పాటు జిల్లా కేంద్రంలో కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు తమ అభ్యంతరాలు, అభిప్రాయాలు తెలియజేయవచ్చన్నారు. ఏపీ ఈఆర్సీ ఛైర్మన్ ఠాగూర్ రామ్సింగ్, ఏపీ ఈఆర్సీ, ఇంధన శాఖ, ట్రాన్స్కో, జెన్కో ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్ అధికారులు అభిప్రాయ సేకరణలో పాల్గొంటారన్నారు.

## చంద్రబాబు వల్ల గ్రామీణాభివృద్ధి

**విశాలాంధ్ర-హొళగుంద:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్లే గ్రామీణ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని టీడీపీ సీనియర్ నాయకుడు కొడాలి వేణుగోపాలరావు అన్నారు. హెన్నూరు కొట్టాలలో ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ బి.వీరభద్ర గౌడ్ సహకారంతో సోమవారం పల్లె పండుగ రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన కూ టమి ప్రభుత్వం వల్ల ప్రతి పల్లెలో కొత్తగా సిమెంట్ రోడ్డులు, డ్రైనేజీలు, బిటి రోడ్ల నిర్మాణం, రోడ్ల మరమ్మత్తు పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, బిజెపి నాయకుల సహకారంతో రాష్ట్ర ప్రగతితో పాటు పల్లె ప్రగతి ముమ్మరంగా కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎం.రమేష్, ఎం.శ్రీనివాసరావు, ఎం.కిరణ్ కుమార్, గోపి, జనసేన నాయకుడు వీరేష్, ఇంజనీర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## నూతన బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - ఎమ్మిగనూరు:** గత ప్రభుత్వం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోకు ఒక బస్సు కాదు, ఒక టైరు కూడా తీసుకొచ్చిన పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రయాణికులకు ఇబ్బంది కరంగా లేకుండా 6 నెలలలో నాలుగు సార్లు 19 కొత్త ఆర్టీసీ బస్సు లను తీసుకొచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో 2 కొత్త బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రహదారిలో బస్సులను తిరుగుతాయని స్పష్టం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలి

**విశాలాంధ్ర - హొళగుంద:** ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవి కురవాలకు ఇవ్వాలని టిడిపి నాయకుడు కురవ చాగప్ప డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి పార్టీకి కురవలు వెన్నంటి ఉన్నారని పార్టీ అభివృద్ధికి, పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని అన్నారు. నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న కురువలకు ఉన్నత పదవులు ఇస్తే నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడతారని ఎన్నో ఏళ్ల నుండి కురవలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ లేక ఉప చైర్మన్ పదవి దక్కలేదని ఆవేదన చెందారు. కురవలకు మార్కెట్ యార్డ్ ఉప చైర్మన్ పదవి ఇస్తే ఎంతో గుర్తింపు అవుతుందన్నారు. అందుకోసం కురవలకు ఉప చైర్మన్ పదవి ఇవ్వడానికి జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ బి.వీరభద్ర గౌడ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. హొళగుంద మండల సింగల్ విండో పదవీలను కురవలకు కట్టబెట్టాలని డిమాండ్ చేశారు.

## పేద కళాకారులకు అండగా ఉంటా

**విశాలాంధ్ర - కర్నూలు:** అవసరమైన కళాకారుల కుటుంబాలకు అండగా ఉంటానని టీజీవీ కళా క్షేత్రం కళా కారుల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని ప్రముఖ పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్ అన్నారు. సోమవారం ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరిన, రంగస్థల నటులు సామ్యూల్ కుటుంబానికి ఆయన రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. రాబోయే కాలంలో పేద, వృద్ధ కళాకారులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ సామ్యూల్ ఆంధ్ర దేశంలో నారద పాత్రకు పేరున్న నటులన్నారు. ఆయన ప్రమీల, అర్జున పరిణయం నాటకంలో నారద పాత్రకు అలాగే నర్సింహారెడ్డి నాటకంలో అనుచరుని పాత్రకు రెండు నంది అవార్డులు అందుకున్నారని తెలిపారు. నటన గాత్రంతో ప్రేక్షకులను మైమరిపించే శామ్యూల్ అనారోగ్యం పాలు కావడం దురదృష్టకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు టీజీవి కళాక్షేత్రం సహాయ కార్యదర్శి పి.రాజారత్నం పాల్గొన్నారు.

## పాము కాటు వేస్తే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించండి

**విశాలాంధ్ర - తుగ్గలి:** మండల కేంద్రమైన తుగ్గలిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాము కరిచిన వారికి చికిత్స చేస్తామని డా.ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం తుగ్గలికి చెందిన రాణి అనే మహిళ వ్యవసాయ పొలంలో కందికట్టును ఎత్తుతుండగా పాము కాటు వేసి నట్లు అనిపించింది. ఆ మహిళ తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్‌ను సంప్రదించగా పాము కాటు వేసిన మహిళకు విరుగుడు మందు ఇంజక్షన్ వేసి మెరుగైన వైద్యం కోసం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు ప్రవీణ్ కుమార్, ప్రతిమలు మాట్లాడుతూ ఎక్కడైనా అనుకోకుండా పాముకాటుకు గురైన వారు నాటు వైద్యం పొందకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అందువల్ల మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని వారు కోరారు

## తృటిలో తప్పిన ప్రమాదం.. వ్యక్తికి తీవ్ర గాయాలు

**విశాలాంధ్ర - ఓర్వకల్లు :** సోమవారం ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ ఎదురుగా లారీ రివర్స్‌లో స్తంభాన్ని ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి. మండలంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో శకునాలా గ్రామానికి చెందిన అశోక్ ఓర్వకల్లు పోలీస్ స్టేషన్‌కు వస్తూ ఉండగా స్టేషన్ ముందర ఉన్న లారీ బండలలోడ్‌తో రివర్స్ వచ్చి కరంట్ స్తంభంను ఢీకొట్టింది. స్తంభం కింద పడిపోవడంతో అక్కడే స్టేషన్ లోపలికి వెళ్తున్న వ్యక్తి తప్పించుకోబోయి క్రింద పడి తీవ్ర గాయాలయ్యాయని కుటుంబం సభ్యులు తెలిపారు. ఓర్వకల్లు ఎసై సునీల్ కుమార్ కేసు దరప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యేను కలసిన తహశీల్దార్

**విశాలాంధ్ర - ఆళ్లగడ్డ:** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను సోమవారం తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెవెన్యూకు సంబంధించి ప్రజలకు సత్వరమే న్యాయం చేయాలని ఎమ్మెల్యే తహసిల్దార్ కు సూచించారు. తాసిల్దార్ తో పాటు వీఆర్వో తులసి, సర్వేయర్ రవి ప్రకాష్ లు ఉన్నారు. రోడ్డు భవనాల శాఖ డీఈ సుబ్బరాయుడు తన సిబ్బందితో ఎమ్మెల్యే అఖిలప్రియను కలిశారు.

## కత్తెర పురుగు నివారణ చర్యలపై అవగాహన

**విశాలాంధ్ర - సి.బెళగల్ :** మొక్కజొన్న పంటలో వచ్చే కత్తెర పురుగు నివారణ చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ తో కలిసి మండల పరిధిలోని గుండ్రేవుల మరియు ఎనగండ్ల గ్రామ పరిధిలో గల రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటలను జిల్లా వనరుల కేంద్రం ఎస్.వెంకటేశ్వర్లు ఏడీఏ, డీఆర్సీఏఓ శశిధర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో రైతులు వేసిన మొక్కజొన్న పంటలను పరిశీలించడం జరిగినది. అనంతరం మొక్కజొన్నలో ప్రస్తుతం కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వారు వివరించారు. వ్యవసాయ సిబ్బంది ఏంపీఈఓలు ఈశ్వర్, ఆసీఫ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి పై ఇంటింటి సర్వే : జిల్లా కలెక్టర్

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు :** జిల్లాలో ఈ నెల 20 వ తేదీ నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ కు సంబంధించి జిల్లా కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2027వ సంవత్సరం నాటికి కుష్టు వ్యాధిని నిర్మూలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.. ఇందులో భాగంగా ఈనెల 20 నుండి ఫిబ్రవరి02 వరకు కుష్టు వ్యాధి పై ఇంటింటి సర్వే చేస్తారన్నారు.. జిల్లా లో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఇంటింటికీ తిరిగి పరీక్షలు చేయాలని, ప్రజలకు కుష్టువ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు..సంబంధిత శాఖల అధికారులు ఈ సర్వే పూర్తి స్థాయిలో జరిగేలా తగిన సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా న్యూక్లియస్ వైద్యాధికారి డాక్టర్ జి.మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు ల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు:** రెవెన్యూ సదస్సు ల్లో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్య క్రమం ద్వారా కలెక్టర్ ప్రజల నుంచి విన తులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కా రంపై అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంపై కలెక్టర్ సమీక్షిస్తూ ఓర్వకల్లు మండలానికి సంబంధించి మండల సర్వేయర్ వద్ద 165 పెండింగ్‌లో ఉన్నాయని, సర్వేయర్ ఏమి చేస్తున్నారని కలెక్టర్ ఓర్వకల్లు తహశీల్దార్‌ను ప్రశ్నించారు. రెవెన్యూ సదస్సులు పూర్తి కావచ్చాయి, అయినా ఒక్క అర్జీ పరిష్కారం చేయలేదని, కలెక్టర్ అసం తృప్తి వ్యక్తం చేశారు. రెండు రోజుల్లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్ఓ సి.వెంకట నారా యణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరం జీవి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోపాటు సంస్కారం నేర్పించాలి

**విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల:** కర్నూలు మండలం నందనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిలిటరీ కాలనీలో సోమవారం పాఠశాల యాజమాన్యం కమిటీ ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సి.రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా ఎస్ఎంసి విధులు - బాధ్యతలపై కమిటీ సభ్యులతో చర్చించడం జరిగిందన్నారు. పాఠశాల నుండి విద్యార్థులు ఇంటికి వచ్చిన తర్వాత ప్రతి తల్లిదండ్రులు కూడా మీ పిల్లలపై శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా టీవీ, మొబైల్ చూడటం ఇలాంటి వాటికి విద్యార్థులను దూరంగా ఉంచాలని, మొబైల్ యాప్‌ల నుండి ముఖ్యంగా నేటి విద్యార్థులు చెడు మార్గాలు వెళ్ళటానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనిన్నారు. చివరలో పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యులు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరీక్షించి తర్వాత కమిటీ సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజనం చాలా బాగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకు, వంట మనిషి మరియు వారి బృందానికి అభినం దనలు తెలిపారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసులు సీనియర్ ఉపాధ్యాయులు తిమ్మప్ప, కళావతి, నాగలక్ష్మి, ప్రమీళ, తెలుగు శ్రీదేవి పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ నిందితుల కోసం గాలింపు

**విశాలాంధ్ర - ఆదోని :** మండగిరి పంచాయతీ లోని సర్వే నంబర్ 351-ఏలో 6.51 ఎకరాల భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. సోమ వారం ఆదోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జిల్లా రిజిస్టర్ చెన్నకేశవరెడ్డిని ఆదోని రెండవ పట్టణ సీఐ సూర్య మోహన్ రావు విచారణ చేపట్టారు. కార్యాలయంలోని సిబ్బందితో పూర్తిస్థాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు ఎవరెవరు సహకరించారో కార్యాలయంలో పని చేస్తున్న ప్రభుత్వ సిబ్బందితో పాటు, ప్రైవేటుగా పనిచేస్తున్న సిబ్బందిని పోలీసులు విచారించి వారి వద్ద నుండి స్టేట్ మెంట్లు తీసుకున్నారు. అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని విక్రయించిన నింది తులు ఆముదాల భాస్కర్, చాకలి ఈరన్నలు దొరికితే ఈ కేసు కొలిక్కి వచ్చే అవకాశం ఉందని పోలీసులు తెలుపుతున్నారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వెనుక రాజకీయ నాయకుల హస్తముందని ప్రజలు చర్చించుకుంటున్నారు. కోట్లాది రూపాయల ఆస్తులు నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేస్తుండడంతో సబ్ రిజిస్టర్ అధికారులపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లడంతో పాటు వారు చేస్తున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వరుస అక్రమ రిజిస్ట్రేషన్లు, నకిలీ పత్రాలతో ఆదోని అంటేనే అక్రమ రిజిస్ట్రేష న్లకు అడ్డాగా మారిందని చెప్పవచ్చు. అక్రమ రిజిస్ట్రేషన్ చేరకుండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకుని రావాలన్నారు.

## చేనేత రంగాన్ని ప్రోత్సహించండి : జిల్లా కలెక్టర్

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు:** చేనేత ఉత్పత్తుల కొనుగోలు ద్వారా చేనేత రంగాన్ని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. సోమవారం సునయన ఆడిటోరియం వద్ద చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు చేనేత కోపరేటివ్ సొసైటీకి సంబంధించి చేనేత వస్త్రాలు కలిగిన సంచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. వాహనంలో ఉన్న పట్టు చీరలు, ఇతర చేనేత ఉత్పత్తులను కలెక్టర్ తిలకించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత రంగాన్ని ప్రోత్సహించడం లో భాగంగా చేనేత ఉత్పత్తులను విక్రయించే సంచార వాహనాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. అధికారులు, ప్రజలు చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు అండగా నిలవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సంచార వాహనం చేనేత వస్త్రాలను విక్రయిస్తూ పలు ప్రాంతాల్లో పర్యటించనుందని కలెక్టర్ తెలిపారు.చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సంచార వాహనాన్ని సునయన ఆడిటోరియం వద్ద కొద్దిసేపు ఉంచడం జరిగిందన్నారు..కలెక్టర్ గారు అందించిన స్ఫూర్తితో మూడు గంటల్లో రూ 41, 236 చేనేత ఉత్పత్తుల్ని విక్రయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజా రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే

**విశాలాంధ్ర - చాగలమర్రి:** గ్రామాల్లో ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు చేపట్టే కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని సంచార చికిత్సల జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పి,ఆశావర్కర్లు, ఏఎన్ఎమ్లుకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వేను క్షుణ్ణంగా చేపట్టాలన్నారు. ప్రతి ఇంటిలోని అందరికీ చర్మంపై స్పర్శలేని మచ్చలు. తెల్లని మచ్చలు, చేతుల నుంచి వస్తువులు జారిపోవడం తదితరాలను పరిశీలించి అనుమానితులను గుర్తించాలన్నారు. కుష్టువాధి రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు అంజలి, సీహెచ్ఓ రమణమ్మ, హెచ్ఈ వెంకటమ్మ, సూపర్వైజర్ రామలింగారెడ్డి పాల్గొన్నారు.

## సాయిబాబా గుడి ప్రారంభోత్సవానికి మంత్రికి ఆహ్వానం

**విశాలాంధ్ర - బనగానపల్లె :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్వగృహం నందు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మని డోన్ పట్టణంలో నూతన సాయిబాబా గుడి ప్రారంభోత్సవంనకు ఆహ్వానించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, సాయి బాబా కమిటీ సభ్యులు. డోన్ పట్టణ టీడీపీ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# గురురాజాలో అట్టహాసంగా ఇంట్రా స్కూల్ క్రికెట్ టోర్నమెంట్

**విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల :** నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీనందు శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఇంట్రా స్కూల్ గర్ల్స్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి తెలిపారు. గర్ల్స్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ వసుధా రాణి, వైస్ ప్రెసిడెంట్ మాధవి, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి మౌలాలిరెడ్డి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ లక్ష్మీ ప్రసన్న అతిధులుగా పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పతాకాలను ఆవిష్కరించి, క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అంతర్ పాఠశాలలో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా ఈ సర్కిల్ క్రికెట్ క్రీడను 14 బృందాలుగా ఏర్పాటు చేసి ఘనంగా నిర్వహించినట్లుగా చైర్మన్ దస్తగిరి రెడ్డి తెలిపారు. బాలికలకు అన్ని రంగాలందు మమేకం చేస్తూ విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలనే సదుద్దేశంతో ఈ క్రీడలు నిర్వహిస్తున్నామని వివరించారు. అతిథులు విజేతలకు మెమొంటోతో పాటు గోల్డ్, సిల్వర్ మెడలను అందజేశారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ అసోసియేషన్ సెక్రటరీ డి. నాగరాజు, భరత్ రెడ్డి, ఓబులేష్, రాజేష్ పాల్గొన్నారు.

# రోడ్డు సౌకర్యం కల్పించాలి : ఇండియా కూటమి సభ్యులు

**విశాలాంధ్ర -చిప్పగిరి:** ఆలూరు నియోజకవర్గం హొాలగుంద మండలం హెబ్బటం గ్రామం నుండి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు హొాలగుంద నుండి దనాపురం 20 కిలో మీటర్ల వరకు రోడ్డు సౌకర్యము కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తలపెట్టిన ఒక్క రోజు పాదయాత్రను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిగెల మురళీకృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం వచ్చి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రోడ్లు బాగు చేయలేకపోతున్నారన్నారు. ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి హొళగుంద మండల ప్రజలు, రైతులు, విద్యార్థులు జీవితాలను కాపాడాలని రోడ్డు ప్రమాదలను అరికట్టాలని కనీసం గర్భిణీ స్త్రీలు ఆదోని హాస్పిటల్‌కు పోవాలంటే అంబులెన్సులు రాని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ సీపీఐ, సీపీఐ(ఎం) ఎమ్మార్పీఎస్ విద్యార్థి సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గూల్యం యల్లప్ప,హొాలగుంద వెంకటేష్ మాట్లాడుతూ రోడ్డు పనులు ప్రారంభించి చదువుకుంటున్న విద్యార్థులు, యువతను సామాన్య మధ్యతరగతి ప్రజలను ఆదుకోవాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ మౌర్య భరత్వాజ్‌కి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు ఇంఛార్జ్ ఖాసిం వలి, ఆదోని ఇంఛార్జ్ రమేష్ బాబు, సీపీఐ, సీపీఐ(ఎం) ఎమ్మార్పీఎస్, విద్యార్ది సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం

**విశాలాంధ్ర - నందికొట్కూరు:** విద్యార్థులు క్రమశిక్షణ తోనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని విశ్రాంత ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్‌ను, కర్నూల్‌కు చెందిన విశ్రాంత ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని లక్ష సాధనకై నిరంతరము శ్రమ చేసినట్లయితే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చన్నారు. దీనికై విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించవలసిన అవసరము ఉందని ఆ దిశగా విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించాలని ఆయన కోరారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా ఉజ్వలమైన భవిష్యత్తు పై దృష్టి సాధించాలన్నారు. అనంతరం పాఠశాల పూర్వపు విద్యార్థి పోచా నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రోగ్రెస్‌ను, పిల్లలు పాఠశాలలో హాజరయ్యే విధానము, అక్కడ వారు విద్యను అభ్యసించే విధానాన్ని, వివిధ పరీక్షల్లో సాధిస్తున్న ప్రగతిని ఎప్పటికప్పుడు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందంతో మాట్లాడుతూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విశ్రాంత ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, నాగిరెడ్డి వేమన శతకపు పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జుబేదా, ఉపాధ్యాయులు రఫీ అహ్మద్, గణిత ఉపాధ్యా యుడు ఈశ్వరయ్య, అల్లి హుస్సేన్, నౌమాన్ హుస్సేన్, హబీబుల్లా, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ హుస్సేన్ ల్యాబ్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.